క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో నియోజకవర్గ నేత వేణురెడ్డి

చిలమత్తూరు: మండలంలోని మొరసలపల్లి పంచాయతీలో టీడీపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ తెలుగు యువత నాయకులు టీడీపీని వీడి వైఎస్సార్సీపీలోకి చేరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ నేత వేణురెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అశ్వర్థ, పాలేపల్లి శ్రీనివాస్, పెయింటర్ రాజు పార్టీలో చేరారు. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, స్థానిక నాయకుడు కులశేఖర్‌రెడ్డి, కొండప్ప పలువురు నేతలు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా చేసిన వలంటీర్లు

హిందూపురం: జగనన్న ప్రభుత్వం మళ్లీ రావాలి అందుకు మేము సైతం అంటూ హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం హిందూపురం, చిలమత్తూరు మండలాల్లో 74 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. హిందూపురం మండలం సంతేబిదనూర్, కిరికెర పంచాయతీల్లో 35 మంది వలంటీర్లు రాజీనామాలు చేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్.దీపిక, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత



పట్టుబడిన కర్ణాటక మద్యాన్ని చూపుతున్న పోలీసులు

హిందూపురం అర్బన్: పట్టణంలోని పరిగి రోడ్డు కట్టకాలువ సమీపంలో శనివారం 288 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. పూలకుంటకు చెందిన మారుతీ టెట్రా ప్యాకెట్లతో పట్టుబడ్డట్లు చెప్పారు.

ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీధర్

హిందూపురం అర్బన్: ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని హిందూపురం సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ జైలు అధికారికి సూచించారు. శనివారం స్థానిక సబ్ జైలును జడ్జి తనిఖీ చేశారు. జైలు ఖైదీలు ఉండే గదులు, వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, తాగునీటి వసతులను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు ఏఏ నేరాల్లో శిక్ష అనుభవిస్తున్నారో జైలు అధికారి అంజినాయక్ వివరించారు. అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని వారు ఉంటే లిఖిత పూర్వకంగా తెలియజేస్తే న్యాయవాదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఖైదీలకు సూచించారు. ఖైదీలు పరిశుభ్రత చర్యలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉషశ్రీచరణ్, శాంతమ్మ

పెనుకొండ రూరల్: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు వైకుంఠ సమారాధన శనివారం గుట్టూరు గ్రామంలో జరిగింది. మంత్రి ఉషశ్రీచరణ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శాంతమ్మ హాజరయ్యారు. ముందుగా శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు మృతి కుటుంబ సభ్యులకే కాకుండా పార్టీకి కూడా తీరని లోటన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యురాలు నిర్మల, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వైశాలి జయశంకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాంట్రాక్టర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యేగా అవకాశమిస్తే ప్రజాసేవకు అంకితమవుతా
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



ప్రచార రథంపై మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

అమరాపురం: ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్న ఉంటేనే సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని, లేకపోతే అన్నింటినీ ఆపేస్తారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ వజ్రభాస్కర్‌రెడ్డి, మడకశిర అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు పేర్కొన్నారు. శనివారం మండలంలోని నిద్రగట్ట, హెచ్‌బీఎస్.కాలనీ, యర్రగుంటపల్లి, కొర్రేవు, ఎస్.గొల్లహట్టి, హొసహట్టి, కెంకెర, ఉప్పారహట్టి, హేమావతి, గొల్లమారనపల్లి, తంబాళహట్టి, తదితర గ్రామాల్లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, ఎంపీపీ ఈరన్న స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మాట్లాడుతూ తాను ఓ ఉపాధి కూలీగా పని చేస్తూ జీవనం చేస్తున్నానని తెలిపారు. తనలాంటి పేద కుటుంబానికి చెందిన వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారన్నారు. తనను గెలిపిస్తే ప్రజాసేవకు అంకితమవుతానన్నారు. తనకు ఎలాంటి ఆశ లేదని, కేవలం ప్రజా సమస్యలు పరిష్కరించడమే ధ్యేయమన్నారు. మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితే అటు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేసి చూపుతారన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, డైరెక్టర్ గగన, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు, మడకశిర నియోజకవర్గం అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపీపీ ఈరన్న, వైస్.ఎంపీపీ క్రిష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు నటరాజు, ఈరన్న, గుజ్జారప్ప, మంజునాథ, గోవిందరాయ, మంజునాథరెడ్డి, జయప్రకాష్, పిఆర్.మూర్తి, నరసింహరాజు, శివన్న, రసూల్‌భాష, మంజునాథ, బరగూరప్ప, ఇషాక్, నభిరసూల్, ధనుంజయ, యంజేరప్ప, ఇర్షాద్, కాంతప్ప, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హిందూపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ వజ్ర భాస్కర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి

టీడీపీని చిత్తుగా ఓడించాలి

మడకశిరరూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ గెలుపే లక్ష్యంగా సమష్టిగా కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని ఆమిదాలగొంది, చెందకచెర్ల, గొడనహళ్లి, ఆర్ అనంతపురం, ఛత్రం, బుళ్లసముద్రం, కల్లుమర్రి, సీ కొడిగేపల్లి, మణూరు పంచాయతీ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ కార్యక్రమంపై నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే వైటీ, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ హాజరై పంచాయతీల వారీగా ప్రధాన సమస్యలు, పార్టీ గెలుపుపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసేలా చూడాలన్నారు. మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను చేసుకొంటేనే పేదలకు మరింత లబ్ధి జరుగుతుందన్నారు. చంద్రబాబు మాయమాటలు, అబద్ధపు హామీలను ప్రజలు నమ్మవద్దని, ఓటు ద్వారా టీడీపీని చిత్తుగా ఓడించాలన్నారు. అనంతరం పార్టీ సామగ్రిని అందజేశారు.

ఈరలక్కప్ప నామినేషన్‌కు తరలిరండి

మడకశిర తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 23న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ వేస్తున్నారని, ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశాల్లో జిల్లా కమిటీ సభ్యులు కల్లుమర్రి శ్రీరాములు, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు హనుమంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మంజునాథ్‌రెడ్డి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు నాగరాజ్‌గౌడ్, శాలిని, మండల జేసీఎస్ కన్వీనర్లు నాగేంద్రయాదవ్, తిమ్మప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ కమిటీల సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పని చేయాలని హిందూపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వజ్ర భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నిద్రగట్ట, హేమావతి గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిద్రగట్టలో ఆయన బూత్ కన్వీనర్లు, మేనేజర్లు, నాయకులతో మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించి ఓటరు ఉన్న వారితో మాట్లాడి మే 13వ తేదీన ఓటు వేయడానికి వచ్చేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధిని వివరించాలని సూచించారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా ఆశీర్వదిస్తే పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని చెప్పాలన్నారు. ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, జేసీఎస్ ఇంచార్జులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన ఎంఐఎం



మాట్లాడుతున్న ఎంఐఎం నాయకులు

హిందూపురం: రాష్ట్రంలో ఇంతవరకూ ఏ ప్రభుత్వం, ఏ పార్టీ చేయలేనంత మంచిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు చేశారని ఎంఐఎం కన్వీనర్ మున్నా, ఇన్‌చార్జి మన్సూర్ అన్నారు. శనివారం హిందూపురం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ఎంఐఎం నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఐఎం అధిష్టానం ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలోని ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీకి పూర్తిగా మద్దతిస్తూ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తారన్నారు. హిందూపురంలో 40 ఏళ్లుగా టీడీపీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా ఉన్నా ఏనాడూ ముస్లిం మైనార్టీలను ఆదరించలేదన్నారు. ఈసారి హిందూపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఎంఐఎం నాయకులు ఇమ్రాన్, ఆజాద్, మన్సూర్, రహమత్, జిలాన్, తౌసిఫ్, బబ్లు, వసీం, జాకీర్, నూర్ అహ్మద్, అబ్దుల్ బారి, ఇదయతుల్లా, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ముస్లింలతో వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణురెడ్డి శనివారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తామంతా వైఎస్సార్‌సీపీకే మద్దతు ఇస్తామని ముస్లిం మైనార్టీలు తెలిపారు. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, నాయకులు అన్వర్ అహ్మద్, షమి, బషీర్, దీలు, బాబా, షాకీర్, నయిముల్లా తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



పులేరు గ్రామంలో ప్రచారం చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



మంత్రి ఉషశ్రీచరణ్‌కు ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

- మంత్రి ఉషశ్రీచరణ్

గోరంట్ల: 'టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం మోసపూరిత హామీలను గుప్పిస్తూ మరోసారి ప్రజలను మోసం చేయడానికి కుట్రలు చేస్తున్నారు. ఆయన మాటలను ప్రజలు నమ్మొద్దు' అని మంత్రి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీచరణ్ , ఎమ్మెల్సీ మంగమ్మ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పులేరు, వెంకటరమణపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని మరేడ్డిపల్లి, పులేరు, కొత్తబోయినపల్లి, శెట్టిచన్నంపల్లి, పెరమాళ్లపల్లి, వెంకటరమణపల్లి గ్రామాల్లో శనివారం మంత్రి ఉషశ్రీ చరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్ దేశంలో ఎక్కడ లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పేదలు మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి వైఎస్ జగన్‌కు పట్టం కట్టాలన్నారు. చంద్రబాబు 2014 ఎన్నికలకు ముందు ఆరు వందలకు పైగా ఆచారణసాధ్యంకాని హామీలు ఇచ్చి అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మంత్రి భర్త చరణ్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు బాషా, జిల్లా మాజీ స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల వెంకటరమణారెడ్డి, ముఖ్యనాయకులు నార్పింపల్లి శివారెడ్డి, రాజేంద్రప్రసాద్, చింతారామ చంద్రారెడ్డి, రాజారెడ్డి, పులేరు సర్పంచ్ ప్రభాకరరావు, వెంకటరమణపల్లి సర్పంచ్ అశ్వర్థరెడ్డి , ఎంపీటీసీ తోహెర తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ చుట్టపు చూపు ఎమ్మెల్యేనే...



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

- ఒక్క అవకాశమిస్తే ప్రజలందరికీ అండగా ఉంటా
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

లేపాక్షి: హిందూపురం ఎమ్మెల్యేగా ఒక్కసారి తనను ఆశీర్వదిస్తే ప్రజలకు ఏ కష్టం రాకుండా అండగా ఉంటానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అన్నారు. బాలకృష్ణ హిందూపురానికి చుట్టపు చూపు ఎమ్మెల్యేగానే ఉన్నారని విమర్శించారు. ఆయన పురం అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని పులమతి, సడ్లపల్లి, తిలక్‌నగర్, సలామత్‌నగర్ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మొదట పులమతిలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు, భక్త కనకదాసు విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. అనంతరం దీపిక మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తనతో పాటు ఎంపీ అభ్యర్థి శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మోసకారి చంద్రబాబు మాయమాటలను నమ్మవద్దని సూచించారు. 2014 ఎన్నికలకు ముందు ఆయన 600కు పైగా హామీలిచ్చి అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పంట రుణాలు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను అప్పుల పాలు చేసారని గుర్తు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు యథావిధిగా సాగాలంటే ఓటర్లందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్తనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు నాగజ్యోతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మారుతీరెడ్డి, కౌన్సిలర్ ముస్తక్, కోడిపల్లి సర్పంచ్ మంజునాథ్, స్థానిక నాయకులు జేకే ప్రభాకర్, సుబ్రమణ్యం, కరియప్ప, రామాంజినరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మంజునాథ్, అల్లాబకాష్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడ మంత్రి పర్యటన

రొద్దం: మంత్రి ఉషశ్రీచరణ్ మండల కేంద్రంలోని సచివాలయం 1, 2, 3 పరిధిలో ఆదివారం ఉదయం 9 గంటలకు పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

మడకశిర రూరల్: మండల పరిధిలోని కల్లుమర్రి పంచాయతీ కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తునట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు.

పూల పల్లకీ ఉత్సవం

చిలమత్తూరు: మండలంలోని థామస్ మన్రో కోడూరు తోపులోని రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం పూల పల్లకీ ఉత్సవం నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ హనుమంతరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం పూల పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

హిందూపురం టౌన్: రిటైర్డ్ ఎస్పీ, ఏపీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఇలియాజ్ సేట్ జ్ఞాపకార్థం నింకంపల్లి జామియా మసీద్ ముతవల్లీ షేక్ అంజాద్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన సప్తగిరి హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం స్థానిక నింకంపల్లి జామియా మసీదు ఆవరణలో ఉచిత గుండె జబ్బులు, న్యూరో సర్జరీ, కిడ్నీ, క్యాన్సర్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ముస్లిం నగారా అధ్యక్షుడు ఉమర్ ఫారూక్ పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవోదయలో విద్యార్థులకు అవగాహన

లేపాక్షి: లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 10, 11, 12 తరగతుల విద్యార్థులకు శనివారం కెరీర్ గైడెన్స్, పాసన్ టు పే చెక్ అనే అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేమనారాయణ, 13వ బ్యాచ్ సమన్వయకర్తలు శారద వరప్రసాద్ పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి ఎంపిక

రొళ్ల: మండల పరిధిలోని దొమ్మరహట్టి వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో మిగిలిపోయిన 18 సీట్లకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మైలారప్ప తెలిపారు. ఈనెల 26న బండ్లపప్పూరు బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లో ఎంపిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇది వరకే సెల్‌ఫోన్లకు మెసేజ్ అందుకున్న అభ్యర్థులు మాత్రమే ఎంపికకు హాజరుకావాలని సూచించారు.

జగనన్నకు అండగా నిలవాలి

సోమందేపల్లి: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం తుంగోడు, సోమందేపల్లిలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

వడదెబ్బపై అవగాహన

అగళి: మండల పరిధిలోని ఆలుడి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం వడదెబ్బపై డాక్టర్ శివనంద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలిచ్చారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



పురం డిపోలో అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్

మడకశిరరూరల్: విద్యార్థులు విద్యతో పాటు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఉన్నత పాఠశాల హెచ్ఎం రాఘవయ్య తెలిపారు. శనివారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. అగ్నిమాపక అధికారి విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురం అర్బన్: ఏసీ, సాధారణ బస్సుల్లో అనుకోకుండా ప్రమాదాలు జరిగితే తక్షణం తీసుకోవాల్సిన నివారణ చర్యలపై హిందూపురం ఆర్టీసీ డ్రైవర్లు, డిపోలోని మెనిక్‌లకు ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్ అవగాహన కల్పించారు. డిపో మేనేజర్ శ్రీకాంత్, ఎఫ్ఎం రామ్ నిశాంత్ పాల్గొన్నారు.

23న ఈరలక్కప్ప నామినేషన్

మడకశిర: మడకశిర అసెంబ్లీ స్థానానికి ఈనెల 23న (మంగళవారం) వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ దాఖలు చేస్తారని నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు పట్టణంలో వేలాది మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేయనున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

హిందూపురం: మండలంలోని తూమకుంట, గోళాపురం గ్రామ పంచాయతీల్లో ముస్లిం, మైనార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, ముత్తవల్లీలు కలీముల్లా, అజీజ్ సాబ్, హుమయూన్, ఏబ్లాక్ కన్వీనర్ మన్సూర్, ఆర్‌కే ఖలీల్, సిరాజ్, బేరింగ్ మస్తాన్, బాషా పాల్గొన్నారు.

ఘనంగా పంచమ జ్యోతుల ఉత్సవం



పంచమ జ్యోతులతో నృత్యం చేస్తున్న దృశ్యం

పావగడ: తాలూకాలోని వెంకటాపురంలో తొగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన చౌడేశ్వరిదేవి పంచమ జ్యోతుల ఉత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ధర్మవరంకు చెందిన భజన మండలి అధ్యక్షుడు ఓబుళేసు నేతృత్వంలో భజనలు చేశారు. అనంతరం అమ్మవారి భక్తులు పంచమ జ్యోతులను మోసుకుని సాంప్రదాయ నృత్యం చేశారు.

జపానంద సేవలు అభినందనీయం

పావగడ: ఆధ్యాత్మిక, ఆరోగ్య సేవలతో పాటు మూగ జీవాలకు జపానంద స్వామిజీ అందిస్తున్న సేవలు అభినందనీయమని తుమకూరు జెడ్పీ సీఈఓ జి ప్రభు ప్రశంసించారు. స్థానిక స్వామి వివేకానంద ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గడ్డి కేంద్రంలో ఆయన రైతులకు గడ్డి పంపిణీ చేశారు.

ప్రశాంతంగా నామినేషన్ల పర్వం

హిందూపురం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పర్వం ప్రశాంతంగా సాగుతోంది. శనివారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. హిందూపురం తహసీల్దార్ కార్యాలయంలో సంయుక్త కలెక్టర్, నియోజకవర్గ ఆర్ఓ అభిషేక్ కుమార్ ఆధ్వర్యంలో హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టారు. ఇప్పటి వరకు హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గానికి ఐదుగురు అభ్యర్థులు ఆరుసెట్లు నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో బాలకృష్ణ రెండుసెట్లుగా దాఖలు చేశారు. శనివారం ఎస్‌యూసీఐ (సోషలిస్ట్ యూనిటీ సెంటర్ అఫ్ ఇండియా) పార్టీకి చెందిన అభ్యర్థి రవీంద్ర నామినేషన్ వేశారు. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ గౌస్ నామినేషన్ దాఖలు చేశారు.

పెనుకొండ: పెనుకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాలసముద్రానికి చెందిన పుర్రోళ్ల నరసింహప్ప శనివారం పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాజీదాన్ సైదా నేతృత్వంలో గట్టి బందోబస్త్ నిర్వహించారు.

మడకశిర: మడకశిర అసెంబ్లీ స్థానానికి బీఎస్పీ అభ్యర్థి ఇందివర్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌరీశంకర్‌కు తన నామినేషన్ పత్రాలను అందించారు. మూడో రోజు ఒకే ఒక నామినేషన్ దాఖలైనట్లు ఆర్ఓ తెలిపారు.